ప్రత్యేక కట్టడాలు.. పది వేల ఏళ్ల నాటి ఆనవాళ్లు

పర్యాటకం

- రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అనేక అంశాలు తోడ్పడుతున్నాయి. అవి నైసర్గిక స్వరూపం, నదీ పరీవాహక ప్రాంతాలు, చెరువులు, వారసత్వ సంపద, చారిత్రక ఆలయాలు, అడవులు మొదలైనవి.
- తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరచడానికి తెలంగాణ రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధి సంస్థ (TSTDC - Telangana State Tourism Development Corporation) ఏర్పాటు అయింది. ఈ పర్యాటక అభివృద్ధి సంస్థ స్వదేశీ పర్యాటకులను ఆకర్షించడానికి ప్రత్యేకమైన ప్యాకేజీలను అందజేస్తుంది.
- హైదరాబాద్ నగరం ప్రపంచంలో చూడదగ్గ 20 ఉత్తమ ప్రదేశాల్లో 2వ స్థానంలో నిలిచింది. (యాన్యువల్ గైడ్ ఆఫ్ నేషనల్ జియోగ్రాఫిక్ ట్రావెలర్ మ్యాగజైన్)
- TSTDC నిజాంల ప్యాలెస్ సందర్శన కోసం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది. ఇందులో ఫలక్‌నుమా ప్యాలెస్, గోల్కొండ, తారామతి మొదలైనవి దర్శించవచ్చు.
- కుతుబ్‌షాహీ సమాధుల సుందరీకరణ కోసం 2015 –16 కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. పర్యాటకుల కోసం బడ్జెట్ హోటళ్లను ఏర్పాటు చేశారు. వాటికి 'హరిత హోటల్స్' అని పేరు పెట్టారు. రాష్ట్రంలో అభివృద్ధి చెందిన టూరిజంలో పిలిగ్రిమ్ టూరిజం, రూరల్ టూరిజం, వైల్డ్‌లైఫ్ & ఎకో టూరిజం, హెరిటేజ్ టూరిజం, కల్చరల్ టూరిజం, క్రూయిజ్ టూరిజం, వ్యాపార టూరిజం, మెడికల్ టూరిజం మొదలైనవి.

పిలిగ్రిమ్ టూరిజం

- తెలంగాణలో అనేక పుణ్య క్షేత్రాలు కలిగి ఉండి ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షిస్తుంది.

ప్రముఖ పిలిగ్రిమ్ టూరిజం కేంద్రాలు

- చిలుకూరి బాలాజీ ఆలయం – రంగారెడ్డి,
- సీతారామచంద్రస్వామి దేవాలయం – భద్రాచలం (ఖమ్మం),
- సరస్వతీ దేవాలయం – బాసర (నిర్మల్),
- సరస్వతీ దేవాలయం – వర్గల్ (సిద్దిపేట),
- లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం – యాదాద్రి భువనగిరి,
- రాజరాజేశ్వరి దేవాలయం – వేములవాడ (సిరిసిల్ల),
- రామప్ప దేవాలయం – పాలంపేట (ములుగు)
- జోగులాంబ దేవాలయం – అలంపూర్ (గద్వాల)
- హనుమాన్ దేవాలయం – కొండగట్టు (జగిత్యాల)
- జైన దేవాలయం – కొలనుపాక (యాదాద్రి భువనగిరి)
- వెయ్యి స్తంభాల గుడి – హనుమకొండ (వరంగల్)
- రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలను కలుపుతూ టెంపుల్ సర్క్యూట్‌ను ఏర్పాటు చేసింది.
- తెలంగాణలోని వివిధ జిల్లాల్లో పిలిగ్రిమ్ టూరిజానికి సంబంధించిన ప్రదేశాలు

ఆదిలాబాద్ జిల్లా

కుంతల జలపాతం : కడెం నదిపై నేరెడిగొండ మండలంలో ఉంది. రాష్ట్రంలో ఎత్తయిన జలపాతం (45 మీటర్లు), దుష్యంతుని భార్య శకుంతల పేరు మీదుగా దానికి ఆ పేరు వచ్చింది.

పొచ్చెర : బోధ్ నియోజకవర్గంలో పొచ్చెర గ్రామ సమీపంలో చిన్న కొండవాడు రాళ్లపై ఈ జలపాతం ఉంది. జాతీయ రహదారి –44 ఈ ప్రాంతం గుండా వెళుతుంది.

కనకాయి : బజార్ హుత్నూర్ మండలం గర్నార్ గ్రామ సమీపంలో ఉంది. దీన్నే కనకదుర్గ జలపాతం అని కూడా పిలుస్తారు.

గాయత్రీ జలపాతం: బోధ్ నియోజకవర్గం ఇచ్చోడ మండలంలో ఉంది.

బర్నూర్ జాతర: ఉట్నూరు మండలంలో ఈ జాతర జరుగుతుంది.

కేస్లాపూర్ నగోబా ఆలయం: ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ నగోబా దేవాలయం గోండు జాతుల వారికి చెందిన ఆరాధ్య దేవాలయం. ఇక్కడ జరిగే నాగోబా జాతర ప్రసిద్ధి చెందింది.

జైనాథ్ లక్ష్మీనారాయణ స్వామి ఆలయం: ఆదిలాబాద్‌కు 18 కి.మీ. దూరంలో ఈ ఆలయం నిర్మించారు. ఈ దేవాలయం జైన వాస్తు శైలిలో అష్టకోణాకృతిలో నిర్మించారు. ఇందులో స్వామివారి విగ్రహ పాదాలపై సూర్యకిరణాలు పడటం వల్ల రాష్ట్రంలో సూర్య దేవాలయంగా ప్రసిద్ధి చెందింది.

సిరిసిల్ల సోమేశ్వరాయలం: ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలో ఉంది.

సోమేశ్వరాయలం: కుంతల జలపాతం సమీపంలో ఉంది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాచల సీతారామచంద్రస్వామి దేవస్థానం: భద్రాద్రి రామాలయాన్ని 'దక్షిణ అయోధ్య' అంటారు. గోదావరి నదీ తీరాన ఉంది. కుతుబ్‌షాహీ నవాబు అయిన అబుల్ హసన్ తానీషా కాలంలో తహశీల్దార్‌గా పనిచేసిన కంచర్ల గోపన్న (భక్త రామదాసు) ఈ ఆలయాన్ని నిర్మించాడు. ఇక్కడ ఉన్న రామచంద్రుల వారిని చతుర్భుజ రామచంద్రుడు అని పిలుస్తారు. భద్రాచలంలో సీతాదేవి, మారీచుని ముద్రలు కనిపిస్తాయి.

పర్ణశాల : దీన్నే 'పంచవటి' అని పిలుస్తారు. భద్రాచలం నుంచి 32 కి.మీ దూరంలో ఉన్న ఈ పర్ణశాలలో రామచంద్రుల వారు 14 సంవత్సరాలు నివసించినట్లు పురాణ గాథల కథనం. అంతేకాకుండా 'బంగారు లేడి' వేషంలో ఉన్న మారీచుడుని పర్ణశాలలో సంహరించాడని విశ్వసిస్తారు.

నేలకొండపల్లి: బౌద్ధ మతానికి సంబంధించిన అనేక ప్రాచీన దేవాలయాలు, విహారాలు, స్థూపాలు ఉన్నాయి. పౌరాణిక ప్రాధాన్యాన్ని సంతరించుకుని ఉన్న ప్రదేశం. మహాభారత కాలం నాటిదిగా చెప్పబడే కీచకగూడెం ప్రాంతంలో విరాటరాజు దిబ్బలు, నకులుడు, సహదేవుడు పని చేసిన గుర్రపు శాలలు, పశుశాలలు ఉన్నాయనేది ప్రజల విశ్వాసం.

అన్నపురెడ్డిపల్లి వెంకటేశ్వరస్వామి వారి దేవాలయం: అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఉంది. మణుగూరు మండలంలో తేగడ జాతర జరుగుతుంది.

అక్షరాల దిబ్బ గుహలు: ముల్కలపల్లి మండలం, నల్లముడి గ్రామ శివార్లలో ఉన్న గుహలు. ఇందులో ఆదిమానవుల చిత్రాలు ఉన్నాయి. 'నాయకపు గిరిజనులు' వీటిని పవిత్రంగా భావిస్తూ ప్రతి సంవత్సరం పూజిస్తారు.

కిన్నెరసాని వన్యమృగ సంరక్షణ కేంద్రం: భద్రాచలం నుంచి 35 కి.మీ దూరంలో కొత్తగూడెం లోని దండకారణ్యంలో భాగంగా ఉంది. ఇది కిన్నరెసాని రిజర్వాయర్ సమీపంలో ఉంది.

జనగామ జిల్లా

సిద్ధుల గుట్ట: బచ్చన్నపేట మండలంలో ఉంది.

జీవికల్ రామాలయం: జీడికల్ రామాలయం పాలకుర్తి మండలంలోని లింగాల ఘనపురంలో ఉంది. ఇక్కడ కొలువై ఉన్న వీరాచల సీతారామచంద్రస్వామి ఆలయం ఆహార భద్రాద్రిగా పేరు గాంచింది.

సోమేశ్వర ఆలయం: పాలకుర్తి మండలంలో ఉంది.

జగిత్యాల జిల్లా

కొండగట్టు ఆంజనేయస్వామి: జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ముచ్చెంపేట గ్రామ సమీపంలో ఆంజనేయస్వామి కొలువై ఉన్నారు. ప్రతి సంవత్సరం ఇక్కడ జరిగే జాతరను 'కొండగట్టు జాతర' అని పిలుస్తారు. ఈ దేవాలయంలోని విగ్రహంలో ఆంజనేయ స్వామి ఒకవైపున, మరోవైపు నరసింహస్వామి ముఖం కలిగి ఉండటం ప్రత్యేకత. అంతేకాకుండా శంఖు చక్రాలు, హృదయంలో సీతారాములను కలిగి ఉండటం కూడా ఒక ప్రత్యేకత.

కోటిలింగాల: శాతవాహనుల రాజధాని, వెల్లటూరు మండలంలో గోదావరి తీరాన ఉన్న చారిత్రక పురావస్తు గ్రామం. ఇక్కడ శివాలయం, సుందరేశ్వరరాయలం ఒకే దగ్గర ఉంటాయి.

కేదారనాథస్వామి ఆలయం: రాయ్‌కల్‌లో ఈ ఆలయం ఉంది. రాయ్‌కల్‌లో, కాశీలో మాత్రమే శివుడు పంచముఖుడుగా దర్శనమిస్తాడు. కాకతీయులు 11వ శతాబ్దంలో నిర్మించారు. దీంతో పాటు మహాశివుడు 5 ముఖాలతో దర్శనమిచ్చే పంచలింగేశ్వర స్వామి ఆలయం కూడా ఇక్కడే ఉంది.

ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి ఆలయం: ధర్మపురి మండలంలో గోదావరి నదీ తీరాన లక్ష్మీనరసింహస్వామి కొలువై ఉన్నాడు. 13వ శతాబ్దంలో నిర్మించారు.

5. జయశంకర్ భూపాలపల్లి జిల్లా

దామర్వాయి: గిరిజన పర్యావరణ కేంద్రం, తాడ్వాయికి 15 కిలోమీటర్ల దూరంలో దామర్వాయి ఉంది. ఒకే ఒక పెద్ద రాయితో నిర్మించిన సమాధి కట్టడం ఇక్కడ ఉంది. పది వేల ఏళ్ల క్రితం కూడా మానవులు భూమి మీద ఉన్నారనడానికి ఈ కట్టడాలే దాఖలాలు. ఇవి ఒక ప్రత్యేక కట్టడాలు.

మల్లూరు పుణ్యక్షేత్రం: పర్యావరణ పర్యాటక కేంద్రం. ఏటూరు నాగారానికి 5 కిలోమీటర్ల దూరంలో మల్లూరు ఉంది. ఇక్కడి చింతామణి జలపాతం ప్రకృతి ప్రేమికులను కనువిందు చేస్తుంది. దట్టమైన అడవిలోని వివిధ ఔషధ వృక్షాల వేళ్లను తాకుతూ వచ్చే ఈ జలపాతాల నీటికి ఔషధ గుణాలున్నాయని, ఈ నీటిలో స్నానం చేస్తే చర్మ రోగాలు నయమవుతాయని స్థానికుల నమ్మకం. మల్లూరు సమీపంలోని కొండపై కొన్ని ఏకశిలా నిర్మాణాలు ఉన్నాయి. ఇవి గిరిజన ఆవాసాలకు సమీపంలో ఉన్నాయి.

ఘణపురం కోట గుడి: ఘణపేశ్వర స్వామి కొలువై ఉన్నాడు.

పాండవుల గుట్ట: రేగొండ మండలంలోని కొత్త పల్లి గ్రామంలో పాండవుల గుహలు ఉన్నాయి.

కాళేశ్వరాలయం: మహదేవ్‌పూర్ మండలంలోని కాళేశ్వరం దగ్గర ఉంది. ఇక్కడి ఆలయం ముక్తేశ్వరాలయంగా పేరు గాంచింది. ఆలయంలో మూడు జ్యోతిర్లింగాలను (కాళేశ్వరం, ద్రాక్షారామం, శ్రీశైలం) కలిపి త్రిలింగ దేశంగా పిలుస్తారు. ముక్తేశ్వరాలయం వద్ద సరస్వతి, ప్రాణహిత, గోదావరి నదుల సంగమం వల్ల ఈ ప్రాంతానికి 'కాళేశ్వర సంగమం'గా పేరు వచ్చింది.

జోగులాంబ గద్వాల జిల్లా

అలంపూర్: నవబ్రహ్మ దేవాలయాలనికి ప్రసిద్ధి. తుంగభద్ర నది ఒడ్డున ఉంది. స్వర్గబ్రహ్మ, బాల బ్రహ్మ, జోగులాంబ (దేశంలోని 18 శక్తి పీఠాల్లో 5వ శక్తి పీఠం) ఆలయాలకు ప్రసిద్ధి.

కామారెడ్డి జిల్లా

సిద్ధి రామేశ్వరాలయం (భిక్కనూరు): కాలభైరవ స్వామి ఆలయం (రామారెడ్డి), లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం (చుక్కపూర్), సోమలింగేశ్వరాలయం (సోమేశ్వర్), భీమేశ్వర స్వామి ఆలయం (బండా రామేశ్వరపల్లి), పోచారం అభయారణ్యం, నిజాం సాగర్, దోమకొండ ఆలయం, ఎగువ మానేరు డ్యామ్, టెక్రియాల్ చెరువు, పోచారం ప్రాజెక్టులు, వేంకటేశ్వర స్వామి ఆలయం – తిమ్మాపూర్, త్రిలింగేశ్వర స్వామి ఆలయం – తాడూరు ఉన్నాయి.

ఖమ్మం జిల్లా

నేలకొండపల్లిలో బౌద్ధ స్థూపం: టాలమీ రచించిన 'జాగ్రఫీ' గ్రంథంలో నేలకొండపల్లిని 'నెల్‌సిడా' అని తెలిపారు. అక్కడ ఉన్న బౌద్ధ స్థూపం దక్షిణ భారతదేశంలోనే అతిపెద్దది. రామ భక్తుడైన రామదాసుగా ప్రసిద్ధి చెందిన కంచర్ల గోపన్న జన్మస్థలం. పాండవులు తమ అజ్ఞాత వాసాన్ని విరాటుని కొలువు ఇక్కడే గడిపారని భక్తుల విశ్వాసం.

కుమ్రం భీం-ఆసిఫాబాద్ జిల్లా

అర్జునలొద్ది గుహలు: తిర్యాని మండలంలో ఉన్నాయి.

జంగూబాయి దేవత లొద్ది: కెరిమరి మండలంలో ఉన్నాయి.

వాంకిడి శివాలయం: కాగజ్‌నగర్ మండలం ఈజాగాంలోని శివమల్లన్న ఆలయం ఉంది. పైవాటితో పాటు టోంకిని హనుమాన్ మందిర్, గంగాపూర్ వేంకటేశ్వరస్వామి ఆలయం, పోతురాజు ఆలయం (కరిమెరి), జోడేఘాట్, కెరిమెరి ఘాట్, సప్తగుండాల జలపాతం, మాణిక్ గూడ గుహలు, ప్రాణహిత వైల్డ్‌లైఫ్ శాంక్చుయరీ మొదలైనవి దర్శనీయ ప్రదేశాలు.

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్, 9959361278

నిపుణ – విద్య, ఉద్యోగ సమాచారం

కేంద్ర సంస్థల్లో జేఈ పోస్టులు

కేంద్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న జేఈ పోస్టుల భర్తీకి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) నోటిఫికేషన్ విడుదల చేసింది.

- **మొత్తం ఖాళీలు:** 968
- **పోస్టులు:** జూనియర్ ఇంజినీర్
- **బ్రాంచీలు:** సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్
- **పోస్టులు ఖాళీగా ఉన్న శాఖలు:** బీఆర్‌వో, సెంట్రల్ వాటర్ కమిషన్, సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 18
- **వెబ్‌సైట్:** https://ssc.gov.in

సీడీఎఫ్‌డీలో పీహెచ్‌డీ

హైదరాబాద్ ఉప్పల్‌లోని సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ (సీడీఎఫ్‌డీ)లో పీహెచ్‌డీ ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.

- **ప్రోగ్రామ్:** పీహెచ్‌డీ
- **అర్హతలు:** గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి మాస్టర్స్ డిగ్రీ (సైన్స్, టెక్నాలజీ, అగ్రికల్చర్) లేదా ఎంబీబీఎస్ ఉత్తీర్ణులు లేదా ఫైనల్ ఇయర్ పరీక్షలు రాస్తున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. దీనితోపాటు సీఎస్ఐఆర్–యూజీసీ నెట్, ఐసీఎంఆర్ తదితర జాతీయ స్థాయి జేఆర్ఎఫ్‌లో అర్హత సాధించి ఉండాలి
- **నోట్:** పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌ను మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ లేదా రీజినల్ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ నుంచి రిజిస్టర్ చేయించి ప్రోగ్రామ్‌ను చేయిస్తారు.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 24
- **వెబ్‌సైట్:** http://www.cdfd.org.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- డీఎస్సీ.. తెలంగాణ చరిత్ర, టెట్.. పెడగాగి కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే రేడియోధార్మిక మూలకం?

గ్రూప్స్ ప్రత్యేకం – కెమిస్ట్రీ

1. నైట్రోఫాస్క్ అనేది?
   1) ఏకమాత్ర ఎరువు
   2) సంయోగ ఎరువు
   3) మిశ్రమ ఎరువు 4) సహజ ఎరువు
2. కింది వాటిలో ఏది సహజ సతులిత ఎరువు?
   1) ఎన్‌డీకే 2) యూరియా
   3) కంపోస్టు 4) నైట్రోఫాస్క్
3. కింది వాటిలో సరైన వాక్యాలేవి?
   ఎ. కోబాల్ట్– 60 నుంచి ఉత్పత్తి అయిన గామా కిరణాలను ఉపయోగించి రేడియోథెరపీ చేస్తారు
   బి. ఎక్కువ రోజులు నిల్వ చేయడానికి కూరగాయలను, విత్తనాలను క్రిమిరహితం చేయడానికి గామా కిరణాలను ఉపయోగిస్తారు
   సి. మెదడులోని కణతులను గుర్తించడానికి, థైరాయిడ్ చికిత్సలో ఆయోడిన్–131ను ఉపయోగిస్తారు
   డి. రేడియోధార్మిక సోడియం–24ను ఉపయోగించి రక్త సరఫరాలో కలిగే అడ్డంకులను అధ్యయనం చేస్తారు
   ఇ. శిలల వయస్సు నిర్ధారణకు యురేనియం డేటింగ్ అనే పద్ధతిని ఉపయోగిస్తారు
   1) ఎ, బి 2) ఎ, సి, డి
   3) ఎ, బి, సి, డి 4) అన్ని
4. కింది వాటిలో తియ్యని వాసనగల సేంద్రియ పదార్థాన్ని గుర్తించండి.
   1) క్లోరోఫామ్ 2) ఎసిటాల్డిహైడ్
   3) ఇథైల్ ఎసిటేట్ 4) ఎసిటిక్ ఆమ్లం
5. ఆహార పదార్థాలను నిల్వ చేయటానికి ఉపయోగించే పదార్థం ఏది?
   1) సోడియం కార్బొనేట్
   2) టార్టారిక్ ఆమ్లం
   3) ఎసిటిక్ ఆమ్లం
   4) బెంజోయిక్ ఆమ్లం
6. కింది వాటిని జతపరచండి.
   ఎ. కర్బన పదార్థాలు, ఫాటీ ఆమ్లాలు – 1. కాలేయం
   బి. అధిక మందులు – 2. పెద్ద పేగు
   సి. Ca, Mg లవణాలు – 3. మూత్రపిండాలు
   డి. కార్బన్ డై ఆక్సైడ్ – 4. సెబేషియస్ గ్రంథులు
   5. ఊపిరితిత్తులు
   1) ఎ–4, బి–3, సి–2, డి–5 2) ఎ–3, బి–4, సి–1, డి–5
   3) ఎ–4, బి–1, సి–2, డి–5 4) ఎ–2, బి–3, సి–1, డి–5
7. సాధారణంగా స్విమ్మింగ్‌పూల్‌లోకి ప్రవేశించే ముందు కాళ్లు కడుక్కోవడానికి పింక్ రంగు ద్రావణం ఉపయోగిస్తారు? అందులో కలిపే క్రిమి సంహార ధర్మం కలిగిన పదార్థం?
   1) పొటాషియం పర్మాంగనేట్
   2) పొటాషియం క్లోరైట్
   3) పొటాషియం సల్ఫేట్
   4) హైడ్రోజన్ పెరాక్సైడ్
8. నిశ్చితం ఎ: కాయలను పక్వం చెందించడానికి ఇథలిన్ వాయువు ఉపయోగిస్తారు.
   కారణం ఆర్: ఇథలిన్ కాయలను కృత్రిమంగా పక్వం చెందిస్తుంది.
   1) ఎ, ఆర్ సరైనవి, ఎ కు ఆర్ సరైన వివరణ
   2) ఎ, ఆర్ సరైనవి, కానీ ఎ కు ఆర్ సరైన వివరణ కాదు
   3) ఎ సరైనది, కానీ ఆర్ సరైనది కాదు
   4) ఎ సరైనది కాదు, కానీ ఆర్ సరైనది
9. చర్య వ్యాధులను నయం చేయడానికి వాడే మందుల్లో ఉండే మూలకం?
   1) ఫాస్ఫరస్ 2) సల్ఫర్
   3) సిలికాన్ 4) నైట్రోజన్
10. ప్రొటీన్‌లను జల విశ్లేషణ చేస్తే వచ్చేవి?
   1) ఫాటీ ఆమ్లాలు
   2) ఎమైనో ఆమ్లాలు
   3) ఆల్కహాల్‌లు
   4) కార్బొహైడ్రేట్‌లు
11. సముద్రపు లోతుల్లోకి వెళ్లే ఈతగాళ్ల శ్వాసక్రియకు సహాయపడేందుకు వాడే ఆక్సాలంగ్ పరికరాల్లో ఉండే వాయు మిశ్రమం ఏది?
   1) 10%, 90% నైట్రోజన్
   2) 20% ఆక్సిజన్, 80% నైట్రోజన్
   3) 20% హీలియం, 80% ఆక్సిజన్
   4) 20% ఆక్సిజన్, 80 హీలియం
12. రసాయనిక శాస్త్ర విభాగాల్లో చేరి ఉండేది?
   1) విశ్లేషణాత్మక రసాయన శాస్త్రం
   2) పారిశ్రామిక రసాయన శాస్త్రం
   3) వ్యవసాయక రసాయన శాస్త్రం
   4) పైవన్నీ
13. వ్యవసాయంలో ఉపయోగించే ఏ రసాయనాల్లో నైట్రోజన్, భాస్వరం, పొటాషియం ఎక్కువగా ఉంటాయి?
   1) ఎరువులు 2) పురుగు మందులు
   3) హెర్బిసైడ్‌లు 4) ఏదీకాదు
14. సూపర్ ఫాస్ఫేట్ ఆఫ్ లైమ్ అనేది ఒక?
   1) నత్రజని ఎరువు
   2) ఫాస్ఫాటిక్ ఎరువు
   3) పొటాషియం ఎరువు
   4) కాల్షియం ఎరువు
15. కింది వాటిలో సరైన వివరణలు కానివాటిని గుర్తించండి.
   1) లాక్టిక్ ఆమ్లం ఒక యాంటిసెప్టిక్
   2) క్లోరమ్ ఫెనికాల్ ఒక యాంటిబయోటిక్
   3) సుక్రలేజ్ ఒక యాంటి మైక్రోబియల్
   4) ఎనాల్జిన్ ఒక ట్రాంక్విలైజర్
   1) ఎ, బి, డి 2) ఎ, సి, డి
   3) ఎ, బి, సి 4) బి, సి, డి
16. స్పృహ తప్పిన వారికి స్పృహ తెప్పించడానికి వాడే స్మెల్లింగ్ సాల్ట్?
   1) సోడియం క్లోరైడ్
   2) అమ్మోనియం క్లోరైడ్
   3) అమ్మోనియం కార్బోనేట్
   4) అమ్మోనియం నైట్రేట్
17. రక్తంలో గ్లూకోజ్ స్థాయిని నియంత్రించే 'ఇన్సులిన్' అనే హార్మోన్ రసాయనికంగా?
   1) కార్బోహైడ్రేట్ 2) పొటీన్
   3) లిపిడ్ 4) ఫాటీ ఆమ్లం
18. గోళ్లు, వెంట్రుకలు కాలినప్పుడు దుర్వాసన రావడానికి కారణమైన మూలకం?
   1) సల్ఫర్ 2) ఫాస్ఫరస్
   3) మెగ్నీషియం 4) కార్బన్
19. కింది వాటిలో రసాయన ఎరువుల్లో ఉండని మూలకం ఏది?
   1) నైట్రోజన్ 2) ఫాస్ఫరస్
   3) పొటాషియం 4) క్లోరిన్
20. మామిడి కాయలను కృత్రిమంగా పక్వానికి తెప్పించడానికి కాల్షియం కార్బైడ్ ముద్దలను ఉపయోగిస్తారు. తేమలో ఈ పదార్థం నుంచి విడుదలైన ఏ వాయువు ఈ ప్రక్రియకు తోడ్పడుతుంది?
   1) ఇథలిన్ 2) ఎసిటలిన్
   3) క్లోరోఫాం 4) హైడ్రోజన్
21. బేకింగ్ పరిశ్రమల్లో బేకింగ్ పౌడర్‌తో పాటు పిండిని గుల్లగా చేయడానికి ఉపయోగించే పదార్థం ఏది?
   1) ఫాస్ఫారికామ్లం
   2) కాల్షియం డై హైడ్రోజన్ ఫాస్ఫేట్
   3) కాల్షియం ఫాస్ఫేట్
   4) కాల్షియం ఫాస్ఫేడ్
22. కాయలను పండ్లుగా చేయడానికి వాడే రసాయనం ఏది?
   1) ఇథలిన్ 2) మీథేన్
   3) ఈథేన్ 4) కార్బన్ డై ఆక్సైడ్
23. మానవ శరీరంలో ఫాస్ఫరస్ ఏ భాగంలో ఉంటుంది?
   1) ఎముకలు 2) దంతాలు
   3) కణజాలం 4) పైవన్నీ
24. శరీరంలో విటమిన్ బి సమర్థ వినియోగానికి అవసరమైన మూలకం ఏది?
   1) ఫాస్ఫరస్ 2) సెలినియం
   3) ఐరన్ 4) మెగ్నీషియం
25. క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే రేడియోధార్మిక మూలకం?
   1) కోబాల్ట్–60 2) కార్బన్–14
   3) యురేనియం–235
   4) ప్లుటోనియం–239
26. నిశ్చితం ఎ: కార్బన్ డై ఆక్సైడ్ విషవాయువు
   కారణం ఆర్: కార్బన్ డై ఆక్సైడ్‌ను పీల్చినప్పుడు శ్వాసక్రియ సరిగా జరగనందువల్ల ప్రాణహాని కలుగుతుంది
   1) ఎ, ఆర్ సరైనవి, ఎ కు ఆర్ సరైన వివరణ
   2) ఎ, ఆర్ సరైనవి, కానీ ఎ కు ఆర్ సరైన వివరణ కాదు
   3) ఎ సరైనది, ఆర్ సరైనది కాదు
   4) ఎ సరైనది కాదు, ఆర్ సరైనది
27. కార్బన్ స్ఫటిక రూపాంతరాలు ఏవి?
   ఎ. గ్రాఫైట్ బి. డైమండ్
   సి. ఫుల్లరీన్ డి. కోక్
   1) డి 2) ఎ, డి
   3) ఎ, బి, సి 4) అన్ని
28. కార్బన్ డై ఆక్సైడ్ గురించి సరైన వాక్యం ఏది?
   ఎ. కిరణజన్య సంయోగ క్రియకు అవసరమైన వాయువు
   బి. కిణ్వ ప్రక్రియలో విడుదలయ్యే వాయువు
   సి. గ్రీన్ హౌస్ వాయువు
   డి. రాత్రిపూట మొక్కలు విడుదల చేసే వాయువు
   1) ఎ, బి 2) ఎ, సి
   3) ఎ, బి, డి 4) అన్ని
29. కార్బన్ డై ఆక్సైడ్ విడుదలయ్యే ప్రక్రియ?
   1) శ్వాసక్రియ 2) దహన క్రియ
   3) కిణ్వ ప్రక్రియ 4) అన్ని
30. ఏ బొగ్గులో కార్బన్ శాతం గరిష్ఠం?
   1) లిగ్నైట్ 2) బిట్యుమినస్
   3) ఆంథ్రసైట్ 4) పీట్
31. డైమండ్ ప్రకాశవంతంగా మెరవడానికి కారణం ఏమిటి?
   1) సంపూర్ణాంతర పరావర్తనం
   2) వక్రీభవనం
   3) రంగు 4) సానపెట్టడం
32. కింది వాటిలో సరైనది ఏది?
   ఎ. కార్బన్ మోనాక్సైడ్ తటస్థ ఆక్సైడ్
   బి. కార్బన్ మోనాక్సైడ్ విషపూరితం
   సి. కార్బన్ మోనాక్సైడ్ గ్రీన్‌హౌస్ వాయువు
   డి. కార్బన్ డై ఆక్సైడ్ వల్ల ఆమ్ల వర్షాలు కలుగుతాయి
   1) ఎ, బి, సి 2) ఎ, బి
   3) ఎ, సి 4) అన్ని
33. బహ్యానుపాత నియమాన్ని పాటించే సమ్మేళనాల జతను గుర్తించండి.
   1) CuO, Cu_2O
   2) H_2O, H_2Se
   3) CuS, CuO
   4) NaCl, NaBr
34. నిశ్చితం ఎ: కార్బన్ మోనాక్సైడ్ దహనశీల వాయువు
   కారణం ఆర్: కార్బన్ డై ఆక్సైడ్ దహనశీలి కాదు, దహన దోహదకారి కాదు
   1) ఎ, ఆర్ సరైనవి, ఎ కు ఆర్ సరైన వివరణ
   2) ఎ, ఆర్ సరైనవి, కానీ ఎ కు ఆర్ సరైన వివరణ కాదు
   3) ఎ సరైనది, ఆర్ సరైనది కాదు
   4) ఎ సరైనది కాదు, ఆర్ సరైనది
35. కింది వాటిలో సరైనది ఏది?
   ఎ. కార్బన్ మోనాక్సైడ్ దహనశీల వాయువు
   బి. కార్బన్ డై ఆక్సైడ్ దహనశీల వాయువు
   సి. మంటలను ఆర్పడానికి కార్బన్ డై ఆక్సైడ్‌ను ఉపయోగిస్తారు
   డి. శీతల పానీయాల్లో కార్బన్ డై ఆక్సైడ్ ఉంటుంది
   1) ఎ, సి, డి 2) ఎ, బి, డి
   3) ఎ, బి, సి 4) అన్నీ
36. కార్బొనేట్‌లను, బైకార్బొనేట్‌లను సజల ఆమ్లంతో చర్య జరిపిస్తే విడుదలయ్యే వాయువు ఏది?
   1) CO_2 2) CO
   3) N_2O 4) Cl_2
37. ఇసుక, క్వార్ట్ జ్జ రసాయన నామం?
   1) సిలికాన్ 2) సిలికాన్ డై ఆక్సైడ్
   3) సోడియం సిలికేట్
   4) సిలికాన్ కార్బైడ్
38. రాళ్లలోని ముఖ్యమైన మూలకం?
   1) కార్బన్ 2) సిలికాన్
   3) ఐరన్ 4) ఫాస్ఫరస్
39. ఏ కర్బన సంబంధ సమ్మేళనం ప్రకృతిలో సమృద్ధిగా లభిస్తుంది?
   1) గ్లూకోస్ 2) ఫ్రక్టోస్
   3) సుక్రోస్ 4) సెల్యులోస్
40. పొడి అగ్నిమాపక పరికరాల్లో ఉండేది?
   1) ఇసుక 2) ఇసుక+సున్నం
   3) ఇసుక+బేకింగ్ సోడా
   4) ఇసుక+వాషింగ్ సోడా
41. కార్బన్ డై ఆక్సైడ్..?
   ఎ. నీటిలో కరిగి కార్బొనికామ్లాన్ని ఏర్పరుస్తుంది
   బి. ఆమ్ల స్వభావం కారణంగా తడి నీలిలిట్మస్‌ను ఎరుపుగా మారుస్తుంది
   సి. సున్నపు తేటను పాలలా మారుస్తుంది
   డి. కిరణజన్య సంయోగ క్రియలో పిండి పదార్థం తయారీకి అవసరం
   పై వాటిలో సరైన వాక్యాలేవి?
   1) ఎ, సి 2) ఎ, సి, డి
   3) బి, సి, డి 4) అన్నీ

సమాధానాలు

1. 3	2. 3	3. 4	4. 3
5. 4	6. 3	7. 1	8. 1
9. 2	10. 2	11. 4	12. 4
13. 1	14. 2	15. 2	16. 3
17. 2	18. 1	19. 4	20. 2
21. 2	22. 1	23. 4	24. 1
25. 1	26. 4	27. 3	28. 4
29. 4	30. 3	31. 1	32. 2
33. 1	34. 2	35. 1	36. 1
37. 2	38. 2	39. 1	40. 3
41. 4			

టాపర్స్ ఇన్‌స్టిట్యూట్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్